జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వేంపల్లె: ఈనెల 26,27, 28 తేదిలలో రాజ మండ్రిలో జరిగే జాతీయ మహా సభలను జయ ప్రదం చేయాలని వేంపల్లె భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆ సంఘం నాయకులు పాల్గొని జాతీయ మహాసభలకు సంబంధించిన గోడ పత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు పెద్ద ఎత్తున ప్రతి కార్మిక సంఘం నాయకులు పాల్గొని కార్మిక ఐక్యతతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, రాయితీలు, సంక్షేమ పథకాలపై గళం విప్పి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు అందరూ సమిష్టిగా పోరాడాలని సూచించారు. గత కరోనా కారణంగా భవన నిర్మాణ కార్మికులు పనులు లేక చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రభుత్వం నుంచి అందాల్సిన క్లెయిమ్స్‌తోపాటు కార్మిక చట్టం ద్వారా చేరాల్సిన ఆర్థిక సహాయం పొందేందుకు వీలుగా ఈ మహాసభల ద్వారా సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చల్లా బాలాజీ, గౌరవ అధ్యక్షుడు రమణయ్య, ఉపాధ్యక్షుడు దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావు, రమేష్ బాబు, జమాల్ బాషా, సిద్దయ్య, సిపిఐ బాషా, చిన్న టోపి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

26న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితిల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 9-30 కి "సామాజిక అభివృద్ధి లో 'భారత రాజ్యాంగం' తోడ్పాటు" అనే అంశంపై వక్తృత్వ మరియు వ్యాసరచన పోటీలను నియోజకవర్గం స్థాయిలో నిర్వహించనున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు బుధవారం తెలిపారు. రాజు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లోని 15-29 సంవత్సరాల వయసు గల కళాశాలల విద్యార్థిని-విద్యార్థులు, యువతీ -యువకులు పాల్గొనుటకు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 9966509364 కి సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

బ్లడ్ డొనేషన్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అడిషనల్ డీఎమ్ హెచ్ఓ ఆదేశాల మేరకు హెచ్ఐవి, ఎయిడ్స్, అలాగే బ్లడ్ డొనేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సును తమ కళాశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఏహెచ్ఓ జగదీష్ మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు చాలా ప్రాముఖ్యమైనదని, విలువైనదని ఈ దశను కాపాడుకోవడంలో మన వైఖరి అలవాట్లు ప్రభావాన్ని చూపిస్తాయన్నారు. విభిన్న కేస్ స్టడీస్‌లను ఉదాహరణల ద్వారా వివరిస్తూ విద్యార్థులను ఉత్తేజపరచారు. ఆర్ఆర్సి కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ రక్త నిధి యొక్క ఆవశ్యకతను రక్తమును ఇతరులకు పంచుటలో ఉండవలసిన ఆసక్తిని వివరించారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర ,ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ ,హెచ్ఓ ప్రోగ్రాం ఆఫీసర్ శైలజ, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రత్యేక జీవో ద్వారా రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) బుధవారం కాంట్రాక్టు కార్మికులు తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ జేఏసీ నాయకులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా తరహాలోనే ప్రత్యేక జీవో ద్వారా ఆర్టీపీపీలోని 1600 మంది కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులతో పాటు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఐక్యవేదిక సమావేశం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: వచ్చే నెల 4వ తేదీన అన్నమయ్య జిల్లా మదనపల్లెలో నిర్వహించే ముస్లిం ఐక్య వేదిక సమావేశాన్ని విజయవంతం చేయాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మేంబరు ఇమామ్‌భాషా కోరారు. ఆ మేరకు బుధవారం పులివెందుల పట్టణంలో ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ, మండల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీసభ్యులతో సమావేశం గురించి చర్చించారు. సమావేశంలో సలహా దారులు. షేక్ అబ్దుల్ గపూరు, గౌరవ అధ్యక్షులు సర్వర్ వలీ. అధ్యక్షుడు హాబీ బుల్ల ప్రధాన కార్యదర్శి బాబఫక్రుదీన్, కార్యదర్శి బాబావలీ సుభహాను, అబ్దుల్ సత్తార్ మీడియా కన్వీనర్ జెండా చాంద్ భాష,మండల ఇంచార్జిలు జిలానీ సలహా దారులు టీచర్ జిలానీ, ఇలీయాజు రఫీ బాబ ఫక్రుధీను తదితరులు ముస్లిం ఐక్యవేదిక కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ రైతులకు ధ్రువీకారణ పత్రాలు

విశాలాంధ్ర -లింగాల : ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసి ఈ క్రాప్ చేయించుకున్న రైతులకు ఈ క్రాప్ ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తున్నామని లింగాల ఆర్ బి కే ఇంచార్జ్ సాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు లింగాల,లోపట్నుతల రైతులు ఆధార్ కార్డు తీసుకొని లింగాల ఆర్ బి కే వద్ద తమ ఈ క్రాఫ్ ధ్రువీకరణ పత్రం తీసుకువెళ్లాలని కోరారు.

ఉక్కు ఫ్యాక్టరీపై మాట తప్పితే వైసీపీకి పుట్టగతులుండవు

ప్రజా పోరాటాలను ఉదృతం చేద్దాం- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాదయాత్రను విజయవంతం చేద్దాం

సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిల పక్ష నేతలు హెచ్చరిక

విశాలాంధ్ర-బద్వేల్ : ప్రధాని మోడీ వద్ద మోకరిల్లి కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జగన్ మెడలు వంచడానికి ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని అఖిలపక్ష నేతలు ఉద్ఘాటించారు. మంగళవారం సిపిఐ బద్వేలు పట్టణ సమితి ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి బాలు అధ్యక్షతన కడప ఉక్కు ఫ్యాక్టరీని సత్వరమే నిర్మించాలని సీపీఐ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బీసీ చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రమణ, సీపీఎం నాయకులు చిన్ని, పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు పిచ్చయ్య, మాజీ కమ్యూనిస్ట్ నాయకులు బండి జకరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఆవాజ్ నాయకులు అన్వర్ బాషా, ఇన్సాఫ్ నాయకులు ఫిరోజ్ లు మాట్లాడుతూ 2014 రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచినా 8 సంవత్సరాల దాటిన ఇంతవరకు ఉక్కు పరిశ్రమ నిర్మాణ కార్యరూపం దాల్చలేదన్నారు. అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మూడు సంవత్సరాలలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉక్కు పోరాటంను మలిచే విధంగా కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం కోసం డిసెంబర్ 9నుండి 13వ తేదీ వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నేతృత్వంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు,జి.ఈశ్వరయ్య, కడప జిల్లా పార్టీ నాయకత్వం జమ్మలమడుగు కన్యాతీర్థం వద్ద ఉన్న శిలాఫలకం నుండి కడప కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు వివరించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాదయాత్రకు సంఘీభావం మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్షంగా పాల్గొంటామని, ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న పాదయాత్ర విజయవంతానికి కృషి చేస్తామని వెల్లడించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, సహాయ కార్యదర్శి చంద్ర మోహన్ రాజు, ఏఐటీయూసీ ఏరియా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నరసింహ, రమణ, నాగేష్, ఇమ్మనియెల్, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అశోక్, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సీపీఎం నాయకులు మస్తాన్, ప్రజా నాట్యమండలి నాయకులు నాగేశం, డీహెచ్‌పీఎస్ నాయకులు జాకొబ్, ప్రసాద్, బాబు,పెంచల య్య అవాజ్ నాయకులు సత్తార్, ఇన్సాఫ్ నాయకులు మస్తాన్, డప్పు కళాకారుల సంఘం ప్రసాద్,చెన్నయ్య మహిళా సమాఖ్య నాయకురాలు రేణుకమ్మ, సాహిద పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరిస్తాం

ఎంపీని సన్మానించిన యర్రగుంట్ల వాసులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో డంపింగ్‌యార్డు స్థల సేకరణ సమస్యను స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డితో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఎర్రగుంట్ల హిందు స్మశానవాటిక అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎంపీ అవినాష్‌ను చక్రాయపేట మండలం నాగులగుట్లపల్లె గ్రామంలో కలిశారు. ఈ సందర్భంగా వారు స్మశానవాటిక అభివృద్ధికి రూ.కోటి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎంపీని దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు డంపింగ్ యార్డు సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎంపీ అవినాష్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులను ఎంపీ అవినాష్‌రెడ్డి ఆప్యాయంగా పేరుపేరున పలుకరించడం విశే షం. కాగా ఈ కార్యక్రమంలో జక్కు చెన్నకృష్ణారెడ్డి, దాసరి సూర్యనారాయణ రెడ్డి, కె.గంగాధర్‌రెడ్డి (కెఓఆర్), మేడా రమేష్‌బాబు, సానేపల్లె మధుసూదన్‌రెడ్డి, రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, రెడ్డయ్యతో పాటు వైసీపీ సీనియర్ నేత కెవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా ఇసుక క్వారీ మూసివేత

విశాలాంధ్ర -కమలాపురం : కమలాపురం మండల పరిధిలోని సరిహద్దులు కూడా తెలియని తహసీల్దారు, మండల రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వర్తించడం వారి పనితీరుకు అద్దం పడుతోంది. క్వారీ ఆది నుంచి వివాదాస్పదంగా నడుస్తున్నా ఉన్నతాధికారుల అటువైపు చూసినా దాఖలాలు లేవు ఎందుకంటే అధికార పార్టీకి నాయకుల అండదండలతోనే క్వారీ నడుస్తోందని అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవ డం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు మండలాల సరిహద్దుల్లో వెదురూరు ఇసుక క్వారీ పేరుతో కమలాపురం మండలంలోని విభరాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో అక్రమంగా కోట్ల రూపాయలు విలువ చేసి ఇసుకను తరలిస్తున్నా పట్టించుకోని అధికారులు. గతంలో కూడా పలుమార్లు తెలుగుదేశం పార్టీకి చెందిన జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి ఆందోళన చేసినా పట్టించుకోని అధికారులు. సంబంధిత జిల్లా అధికారులం దరికీ స్పందనలో ఫిర్యాదు చేసిన ఎల్లారెడ్డి. సంబంధిత అధికారు లందరూ మామూళ్ల మత్తులో తూగుతుండడంతోనే ఇంత వ్యవహారం జరుగుతు న్నా తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారని పుత్తా ఎల్లారెడ్డి ఆరోపించారు. సర్వే చేయవలసిన శాటిలైట్ మిషన్ ప్రభుత్వం రీఛార్జ్ చేయక పనిచేయడం లేదంటూ చేతులెత్తేసిన అధికారులు.

ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య సేవలు

విశాలాంధ్ర-కాశినాయన : ఫ్యామిలీ ఫిజిషయన్ కాన్సెప్ట్ ఇటుగుళ్ల పాడు గ్రామంలో వైద్యాధి కారులు ప్రశాంతి, వెంగల రావు ఆధ్వర్యం లో నిర్వహిం చడం జరిగింది.65మందికి వైద్యం అందించారు. ఆస్తమా, జలుబు, దగ్గు, వళ్ళు నొప్పులు,బీపి, షుగర్, గ్యాస్ ట్రబుల్,గొంతు నొప్పి మొదలైన జబ్బులకు వైద్యం అందించి మందులు అందజేశారు. 5మందిగర్భిణీ స్త్రీలకు రక్త పరీక్ష చేసి ఐరన్, క్యాల్షియమ్ మాత్రలు ఇచ్చారు. టీబి, డెంగు, మలేరియా, పెరాలసిస్, హెచ్ ఐ వి, గర్భ వతులకు పరీక్ష లు, షుగర్, బీపి, ఈ సి జి లాంటి పరీక్షలు అందుబాటు లో ఉన్నాయని మిడ్ లవల్ హెల్త్ ప్రొవైడర్ సిహెచ్ఓ హరిప్రియ తెలిపారు. మరియు 67రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఇటుగుళ్ల పాడు, అక్కంపేట, కొట్టాల పల్లి, అమగం పల్లి, అంబవరం గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇటుగుల్లపాడు గ్రామానికి 104 వాహనం నెలకు రెండు సార్లు వస్తుందని కావున షుగర్, బీపి, చి రు వ్యాధులు, గర్భవ తులకు మందులు అందుబాటులో వున్నాయి కావున ఈ అవకాశం ఉపయోగించుకో వాలని వైద్యాధికారులు అన్నారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫిసర్ నిర్మల, మండలఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, సుబ్బరాయుడు, సచివాలయం అబ్సర్వర్ రాఘవ రెడ్డి, సచివాలయం ఏ యన్ యం సువార్త, ప్రసన్న లక్ష్మి, సి హెచ్ ఓ హరిప్రియ, కంప్యూటర్ ఆపరేటర్ పద్మ,104వాహనం డ్రైవర్ రవి, ఆశకార్యకర్తలు సరస్వతి, సంజీవమ్మ, లక్ష్మీదేవి, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరు

: వైసీపీ అభ్యర్థి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం పోరాడుతానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసన మండలి వైసీపీ అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చాలా కాలం నుంచి తాను ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతున్నానన్నా రు. ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు తాను వారధిగా ఉంటూ ఉపాధ్యా యుల వాణి వినిపిస్తానని వెల్లడించారు. ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు తదితర బకాయిల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తానన్నారు. అలాగే ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను అధిక ప్రాధాన్యతనిస్తానని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పోద్బలంతోనే తాను వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు, అందరి ఆశీర్వాదంతో తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టరు వరప్రసాద్, వైసీపీ కన్వీనరు హాలు గంగాధర్‌రెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ ప్రతినిధి సికె వెంకటనాథరెడ్డి, పిఆర్‌టియు 102, 197 సంఘాలు, గురుకుల పాఠశాల అసోసియేషన్ నాయకులు, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు, ప్రభుత్వ కాంట్రాక్టు అధ్యాపకుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాలధర పెంపు

విశాలాంధ్ర-వేముల: ఏపీ ప్రభుత్వం అమూల్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన పాలధర గురువారం నుంచి అమలవుతున్నట్లు అసిస్టెంటు ప్రాజెక్టు మేనేజరు డీఆర్డీఏ మెటార్ ఆంజనేయులు తెలిపారు. మండలంలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ద్వారా పాల సేకరణ జరుగుతున్న కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా రూట్ సెవెన్ పరిధిలో అలవలపాడు, రామిరెడ్డిపల్లి, సిద్ధంరెడ్డి పల్లి గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాల స్వచ్ఛతను శాంపుల్ పాల సేకరణ పాడి రైతులకు బిల్లుల చెల్లింపులు, పాడి రైతులకు ఎస్ఎంఎస్ అలర్ట్ ద్వారా సమాచారం చేరవేయడం పాల కేంద్రం పరిశుభ్రత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్ ద్వారా పాల సేకరణ పారదర్శకంగా జరగాలన్నారు. మహిళ పాడి రైతులు స్వచ్ఛమైన, నాణ్యమైన పాలను సేకరించాలని కోరారు. అమూల్ ప్రాజెక్ట్ 24వ తేదీ నవంబర్ నుండి పెరిగిన కొత్త పాల ధరల పెంపుదల అమలులోకి వస్తుందని తెలిపారు. పాల సేకరణ కేంద్రాలకు పాలు పోసిన మహిళా రైతులు కొత్త రేట్ చార్ట్ ప్రకారము ధరలకు సరిచూసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో విఓఏలు, ఏయంసీయూ సెక్రటరీలు మహిళాపాడి రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి మార్గంలో నడవాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: విద్యార్థులు క్రమశిక్షనతో ఉపాధ్యాయుల యొక్క విద్యపైనే దృష్టి పెట్టాలని, చెడు మార్గాలపై దృష్టి పెట్టొద్దు అని ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సంధర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రీనివాసులు రాజు, మైదుకూరు రూరల్ సీఐ నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ నిన్నటి దినం విద్యార్థి హర్షిత్ దీక్షిత్ మృతి చెందడంతో విద్యార్థులు మానసికంగా గురి అవుతున్నారని, విద్యార్థుల యొక్క సమస్యలు ఏవైనా ఉంటే ఉపాధ్యాయులకు తెలపాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో మంచి వాతావరణాలు, విద్యార్థులు అందరు కలిసి మెలిసి ఉండి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చుకోవాలని, చెడు మార్గాన్ని ఎంచుకోవద్దు అన్నారు. ఉపాధ్యాయులు కూడ విద్యార్థులను ఒత్తిడికి గురికాకుండా తమ సబ్జెక్టును వారికి తెలియజేసి విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు. చెడు మార్గంలో విద్యార్థులు ఉంటే విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేసి వారి ద్వారా కొంత కౌన్సిలింగ్ ఇచ్చి మనదారికి తెచ్చుకునే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎస్ఐ విద్యాసాగర్ పాల్గొన్నారు.

భావన టౌన్ షిప్‌పై నిరాధార ఆరోపణలు

మేనేజింగ్ పార్ట్‌నర్ గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గతంలో, భావన టౌన్ షిప్ మీద పూర్తి ఆధారాలతో సమాచారం ఇవ్వడం జరిగిందని, మా సంస్థ పై నిరాధార మైన ఆరోపణలు చేసి మాకు ఆటంకాలు కలిగించడం తగదని బుద్ధ, భావన టౌన్ షిప్ మేనేజింగ్ పార్ట్‌నర్ గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్పిపి నాయకుడు రవిశంకర్ రెడ్డిని తన అక్రమాలను భరించలేక సీపీఐ బయటికి తరిమివేసిందన్నారు. అలాంటి బెదిరింపు ధోరణిలకు పాల్పడే రవిశంకర్ రెడ్డి టిడిపి రాష్ట్ర నాయకుడు తన మద్దతు తెలుపడం తన స్థాయిని తగ్గించుకో వడం హాస్యాస్పదం అన్నారు. రవిశంకర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ పేరు చెప్పుకుని అక్రమాస్తులు, పెద్దమొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ డబ్బులు యివ్వని వారిపై యిలా రాద్ధాంతం చేస్తున్నాడని ఆరోపించారు. ఒప్పందం ప్రకారం డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి దగ్గర స్థలం కొనుగోలు చేశామని,మేము బెదిరించి తీసుకున్నామని ఆరోపణలు చేయడం సరికాదని, మేము బెదిరించి ఉంటే డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి తమపైన ఫిర్యాదు చేయొచ్చు కదా అన్నారు. మాపై ఎటువంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేయడం దారుణం అని,రిటైర్డ్ జడ్జి తో విచారణకు మేము సిద్ధం అని సవాల్ చేశారు.ఏ రిటైర్డ్ జడ్జి దగ్గరకు రమంటే మేము వస్తాం అని తెలిపారు. ప్రభుత్వ జీఓ ప్రకారం మేము బుద్ధ,బావన స్థలం ను రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. మాపై ఆరోపణలు చేస్తున్న రవిశంకర్ రెడ్డి అక్రమంగా సంపాదించిన కోటి రూపాయలతో కడప బుగ్గవంక ప్రాంతంలో ఇల్లు కట్టాడు, తన బిడ్డల మీద ప్రమాణం వేసి చెబుతారా నీ దగ్గర అన్ని సక్రమంగా ఉన్నాయని ప్రశ్నించారు. బ్లాక్ మెయిల్ చేయడానికే రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ స్థాపించావా అని ఏద్దేవా చేశారు. టీడిపి, తదితర మద్దతుదారు పార్టీ నాయకులు తమ స్థాయిని తగ్గించుకునే విధంగా ప్రవర్తించరాదు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అంటే తమకు ఎంతో గౌరవం ఉందనీ, ఇలాంటి అక్రమాదారుని వల్ల ఆ పార్టీకి చెడ్డ పేరు వస్తుందన్నారు. యిప్పటికీ అయినా నిరాధార ఆరోపణలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి సాంఘిక సంక్షేమ చైర్మెన్ పులి సునీల్ కుమార్, వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ నాయకులు మాతంగి సుబ్బరాయుడు, అట్లూరు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా కేంద్రం కోసం దాల్మియా భారత్ ఫౌండేషన్ ఒప్పందం

విశాలాంధ్ర - మైలవరం : దాల్మియా భారత్ లిమిటెడ్ సిఎస్ఆర్ విభాగమైన దాల్మియా భారత్ ఫౌండేషన్ తన కొత్త దాల్మియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ స్కిల్‌ను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తో ఎంఓయూతో ఒప్పందం కుదుర్చుకుందని దాల్మియా పరిశ్రమ పిఆర్ఓ జయరామ కృష్ణ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని చిన్నకొమెర్ల గ్రామం వద్ద ఉన్న దాల్మియా సిమెంట్ పరిశ్రమ లో విలేఖరులతో మాట్లాడుతు ఈ ఎంఓయూపై ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్య నారాయణ, దాల్మియా భారత్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అరవింద్ బోధన్‌కర్ బుధవారం సంతకాలు చేశారని,ఈ ఒప్పందం భారతదేశం తర్వాత తరం వర్క్‌ఫోర్స్ పట్ల దాని నిబద్ధతను డిబిఎఫ్ మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. కడప దీక్షా కేంద్రం 360 మంది ట్రైనీల ప్రారంభ వార్షిక శిక్షణ సామర్థ్యంతో నిర్మాణ సంబంధిత నైపుణ్యాలపై ఐటిఈఎస్ మరియు హెల్త్‌కేర్ సెక్టార్‌లో యువతకు శిక్షణ మరియు దీక్షా కేంద్రం వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉంటుందని చెప్పారు. దాల్మియా భారత్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అరవింద్ బోధన్‌కర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత ప్రయోజనం కోసం పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఇది అనుకూలీకరించబడుతుందని కాబట్టి నాణ్యమైన నైపుణ్య శిక్షణలను అందించడానికి దీక్షా సెంటర్‌లో ముందస్తు అర్హత మరియు వృత్తిపరమైన శిక్షకులు ఉంటారని,ట్రైనీ మరియు ట్రైనర్ మాడ్యూల్స్ నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం రూపొందించబడతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా శిక్షణ తో పాటు అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ సహాయం అందించడంతో పాటు జాయింట్ సర్టిఫికేషన్‌ను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కడప యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా, సియస్ఆర్ రామరాజు , సంజయ్ కుమార్, అశ్విన్ కుమార్, రామచంద్ర రావు, భాస్కర్ రావు మొదలైన వారు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి న్యాయంచేయాలి

కళాశాల వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గురకుల కళాశాల లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి హర్శదీక్షిత్ మృతి చెందటంతో వారి కుటుంబానికి న్యాయం జరగాలంటే ప్రజాసంఘాలతో కలిసి కళాశాల మెయిన్ గేట్ వద్ద విద్యార్థి కుటుంబసభ్యులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ముగ్గురు విద్యార్థులు వరుసగా మృతి చెందడం మృతికి కారణమైన వారిని సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. ఈ సంధర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో జిల్లా అధికారు ఈ కళాశాలపై పర్యవేక్షణ లేకపోవడంతోనే విద్యార్థులు వరుసగా మృత్యువాతపడుతున్నారని అన్నారు. మృతిచెందిన కుటుంబాలకు న్యాయంచేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మృతిచెందిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.20లక్షల పరిహారం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనింగ్ కలెక్టర్ శ్రీనివాసులు, రాజు, జిల్లా డీసీఓ సుకన్య మాట్లాడుతూ విద్యార్థుల కుటుంబాలకు న్యాయంచేస్తామని వారికి ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబానికి కొంత ఆర్థికసాయం, సాగుభూమి అందచేస్తామని వారికి హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి హృధయనాథ్, ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఈశ్వరయ్య రాజు, మైదుకూరు రూరల్ సీఐ నరేందర్ రెడ్డి, మఠం ఇంచార్జ్ తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎస్ఐ విద్యా సాగర్, ప్రజాసంఘాల నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ ఫెయిర్ ప్రదర్శన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: పాఠశాల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో భాగంగా విజ్ఞాన ప్రదర్శనను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కందిమల్లాయిపల్లెలోని పాఠశాలలో ప్రధానోపా ధ్యాయురాలు విజయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తమలోని విజ్ఞాన కౌశలాలను వివిధ రంగాలలో ప్రదర్శించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ భూతం సందర్శ కులను ఆకర్శించింది. విజ్ఞాన, గణిత, సాంఘీకశాస్త్రాలలోని అనేక విశయాలను విద్యార్థులు ప్రదర్శించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్నా కాలనీలను ప్రదర్శించారు. నీరు మరియు గాలితో నడిచే రాకెట్ బయోగ్యాస్‌తో నడిచే వాహనములు, హైడ్రాలిక్ ప్రొక్లెయిన్, సాంప్రదాయ పద్ధతులతో ఏర్పాటుచేసిన నీటిశుద్ధి పరికరం, కూలర్, ఫ్రిడ్జ్, సబ్బు, శాంపు, శానిటైజర్ మొదలగు వాటిని విద్యార్థులు ప్రదర్శించారు. గణిత శాస్త్రంలోని అనేక మెళుకువలను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. వ్యర్థ పదార్థాలతో అలంకరణ సామాగ్రి, పర్యావరణ కాలుష్యం వలన ప్రకృతిలో జరిగే పరిణామాలు, భూమిపై ఖండాలు ఏర్పడిన విధానం అలాగే పర్యావరణంపై ప్లాస్టిక్ ప్రభావాన్ని భూతంలాగా చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పాఠశాల స్థాయిలో 5రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయి ప్రదర్శనకు పంపిస్తామని, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి ప్రదర్శణకు పంపిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి తెలిపారు.

ఉద్యమ అభ్యర్థులకే మా మద్దతు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆర్ట్, వర్క్, మ్యూజిక్, డ్యాన్స్, వీవింగ్, విభాగాలల్లో సమగ్ర శిక్ష ద్వారా వివిధ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల రాష్ట్ర సంఘం, ఎ.పి.యస్.యస్.ఎ.డబ్ల్యూ.హెచ్ పి.ఇ.ఐ.డబ్ల్యు. ఎ.రాబోయే ఎం.ఎల్.సి. ఎన్నికల్లో పశ్చిమ రాయల సీమ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. అభ్యర్థిగా కత్తి నరసింహా రెడ్డికి పట్టభద్రుల ఎం.ఎల్.సి.గా పోతుల నాగరాజుకి రాష్ట్ర పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల అసోసియేషన్ మా పూర్తి మద్దతును ప్రకటిస్తున్నాము అని రాష్ట్ర అధ్యక్షులు షేక్ హాజీ మలంగ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కన్నెకంటి మహేష్ బాబు లు తెలిపారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా





మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా 21వ వార్డు మారుతీ నగర్ ప్రాంతంలో తనిఖీ చేశారు. మొదటగా ఎస్ వి డి సి కాలేజ్ పక్కన ఉన్న స్మశాన వాటికను అభివృద్ధిలో భాగంగా స్మశాన వాటిక ప్రహ రీ గోడను నిర్మించాలని అనంతరం స్మశాన వాటిక నందు నీటి సౌకర్యం కల్పించవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్వి డిగ్రీ కాలేజ్ సమీపమున ఉన్న బ్రిడ్జి ప్రక్కన ప్రవేశిస్తున్న డ్రైన్ సిల్ట్ తీయించవలసినదిగా అనంతరం తగిన సమయంలో వాటిని శుభ్రం చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సంధ్యా సర్కిల్ వద్ద నుండి ఎర్రముక్కపల్లి సర్కిల్ వద్ద వరకు జరిగిన డ్రైన్ పనుల రీ స్టోర్ (పున నిర్మాణ పనులు) చేయించే పనులను తక్షణమే చేసే విధంగా సంబంధిత అధికారులకు తెలిపారు.

పీహెచ్‌సీని పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-సింహాద్రిపురం : సింహాద్రిపురం మండలం బిదినంచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ మంగళవారం పరిశీలించారు. అనంతరం సింహాద్రిపురం - వెలిదండ్ల రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణపై కూడా ఆయన పరిశీలించారు. జేసీ వెంట తహసీల్దార్ మహబూబ్ బాషా, పీహెచ్సీ డాక్టర్ ఖాజామోహిద్దీన్ తదితరులు ఉన్నారు.

పంట నమోదు పత్రాలను అందజేయాలి

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతుకు పంట నమోదు పత్రాలను అందజేయాలని కమలా పురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని యు వెంకటాపురం, వెల్దుర్తి, కొమ్మ ద్ది రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 6095 మంది రైతులు 21670 ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేశారన్నారు. పంట సాగు వివరాలను వంద శాతం నమోదు చేశామన్నారు. నమోదుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను రైతులకు అందజేస్తామ న్నారు. 99 శాతం మంది రైతులకు ఈకేవైసీ చేశామన్నారు. పంట నమోదు ధృవీకరణ పత్రాలు అందని రైతులు రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి, రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ నమోదు

విశాలాంధ్ర-చాపాడు : మండలంలోని చియ్యపాడు గ్రామ సచివాలయంలో ఈ నెల 23 నుంచి 25వ తేది వరకూ ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ నాయుడు తెలిపారు. చియ్యపాడు గ్రామ సచివాలయ పరిధిలోని పిల్లలు, విద్యార్థులు, యువకులు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలందరూ ఆధార్ కార్డు సేవలు వినియోగించుకోవాలని చిరునామాలో మార్పులు, పేర్లు, అడ్రస్, వయస్సు ఇతరత్ర వివరాలతో ఆధార్ నమోదు చేసుకోవచ్చని ఎంపీడీఓ తెలియజేశారు.

నూతన పాలక మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ

విశాలాంధ్ర-గోపవరం : మండలంలోని ఓబుళం గ్రామంలో వెలసి ఉన్న శ్రీమల్లెం కొండేశ్వరస్వామి దేవస్థా నానికి నూతన పాలక మండలి ఏర్పాటుకు జిల్లా దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాజంపేట డివిజన్ తనిఖీ అధికారి శివయ్య తెలిపారు. ఈ మేరకు మల్లెంకొండేశ్వరస్వామి దేవస్థానం, బద్వేలు కార్యనిర్వహణాధికారి కార్యాలయం, బ్రాహ్మణపల్లె సచివాలయం, తహసీల్దారు కార్యాలయంలో విడుదలైన ఉత్తర్వులను నోటీసు బోర్డులో ఉంచామన్నారు. ఆసక్తి కలిగిన వారు ఎవరైనా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-గోపవరం : మండలంలోని గోపవరం ప్రాజెక్టు కాలనీలో సెంచూరీ ప్యానల్ లిమిటెడ్ వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జనరల్ మేనేజర్ రమేష్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో నెల్లూరు అపోలో ఆసుపత్రి వైద్యబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జనరల్ మేనేజర్ రమేష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గోపవరం ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటుకు భూమిని ఇచ్చిన ప్రాజెక్టుకాలనీ-1, 2 గ్రామాలకు చెందిన వారి ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలా వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులను పంపిణీ చేస్తామన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర- ఖాజీపేట : మైదుకూరులోని వనిపెంట రోడ్డులో ఉన్న హెచ్సీసీ హాస్పిటల్ ప్రథమ వార్షి కోత్సవం సందర్భంగా మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు భూమిరెడ్డి చంద్రశేఖర్, కె. శ్రీలలిత, సి. మల్లికార్జు నరెడ్డి 150 మందికి ఎక్రేస్, రక్త పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో రూ.1000లకే మెటర్నటీ హెల్త్ కార్డు అందిస్తున్నామన్నారు. కీళ్లు, నరాల శస్త్రచికిత్స, గర్భిణులకు, చిన్న పిల్లలకు అత్యు త్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులకు నార్మల్ డెలివరి కోసం ఉచిత అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని, వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సామాజిక తనిఖీ ప్రారంభం

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : 2020-21, 2021-22 సంవత్సరాలకు సంబంధించి ఉపాధి, పంచాయతీరాజ్, వెలుగు, సర్వశిక్షా అభియాన్ పథకాల ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలు మంగళవారం నుంచి ప్రారంభమైనట్లు ఉపాధి హామీ ఏపీఓ వెంకట సుబ్బయ్య తెలిపారు. ఆయన తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సామాజిక తనిఖీలు చేపట్టిన అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తామన్నారు. 26న ఉరుటూరు, తంగెడుపల్లె, అలిదెన, యు. రాజుపాలెం, 27న కొమ్మద్ది, మొయిల్లచె రువు, 28న వెల్దుర్తి, 30న గంగిరెడ్డిపల్లె, వీరపునా యునిపల్లె, యు.వెంకటాపురం, ఎన్.పాలగిరి, డిశం బర్ 1వ తేదీన అనిమెల, పాయసంపల్లె, ఎస్.పాలగిరి, 2న మిట్టపల్లె, 3న గోనుమాకులపల్లె, ఇందు కూరు, యరమలపల్లె, సర్వరాజుపేట, తలపనూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తారని, 5వ తేదీన మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయ ఆవరణలో ఒపెన్ ఫోరం నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం లోనే మైనారిటీలకు పెద్ద పీట: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ ప్రభుత్వం మైనారి టీలకు పెద్ద పీట వేస్తుందని, సీయం జగన్ పై అక్కసుతో ప్రతిపక్షాలు రాద్ధాతం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం అంజాద్ బాష అన్నారు. బుధవారం వైఎస్సార్ ప్రెస్ క్ల బ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకు అభద్రతా భావంతో చంద్రబాబు లాస్ట్ ఛాన్స్ అని ప్రజలను అడక్కుటుంటున్నారని అన్నారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ మభ్య పెడుతున్నార ని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీల పై చంద్రబాబు, ఆయన బ్యాచ్ దొంగ ప్రేమ చూపిస్తుంటే బాధగా ఉందన్నారు. స్వతంత్ర భారత దేశంలో మైనార్టీ లను అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. 5 ఏళ్లలో చంద్రబాబు హయాంలో మైనార్టీ లకు ఎం చేసాడో, ఎం ఇచ్చాడో ప్రజలకు అంద రికి తెలు సన్నారు. రంజాన్ తోఫా పేరుతో చంద్రబాబు వాళ్ళ అనుచరుల కంపెనీ ల నుండి వాడిపోయి న సరుకులు ఇచ్చారు. మైనార్టీల సంక్షేమం కోసం 20 వేల కోట్ల రూపాయలు వేచించిన ఘనత మా ప్రభుత్వాని దన్నారు. దేశంలో హజ్ యాత్రకులకు ఆర్థిక సహాయం అంచిందిన మొట్టమొదటి రాష్ట్రం మన రాష్ట్రం , జెరూసలేం వెళ్తున్న క్రిస్టియన్ సోదరులకు సైతం ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. ఇస్లామిక్ వ్యవస్థ స్థాపిస్తాం అని వైఎస్ జగన్ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం తమదేనని స్పష్టం చేసారు.

ప్రజల సంతోషమే జగనన్న ఆకాంక్ష

విశాలాంధ్ర-చక్రాయపేట : రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ఆకాంక్ష అని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని నాగలగుట్టపల్లెలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పాడా ఓఎస్డీ అనిల్కుమార్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రతి ఇంటి వద్దకు వెళుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూనే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. అర్థాంతరంగా ఆగిన రామాలయం నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి ప్రహరీ గోడ నిర్మించాలని, రాయచోటి వేంపల్లె ప్రధాన రహదారి వద్ద నుంచి రామాలయం మీదుగా పొలాలకు వెళ్లే దారి ఏర్పాటు చేయాలని, సినిమా థియేటర్ పక్క బజార్లో కొళాయిలకు నీరు రావడం లేదని, సురభి గ్రామం నాగలగుట్టపల్లెలో కళాక్షేత్రం నిర్మించాలని తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసు కువచ్చారు. స్పందించిన ఎంపీ తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశించారు.

క్షయ బాధితులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో తల్లం సూపర్ మార్కెట్ యజమాని తలుపుల సాగర్ ఆధ్వర్యంలో బుధవారం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి బారిన పడినవారికి వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని తప్ప కుండా మందులు వాడుతూ పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ రాజు, పులివెందుల టీబీ యూనిట్ స్టాఫ్ నాగుల నాయక్, నాగేంద్ర కుమార్, భాగ్యలక్ష్మి, ప్రసాద్ ,రాధాదేవి పాల్గొన్నారు.

వార్డు పర్యటన

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ పరిధిలోని యర్ర గుడిపల్లెలో బుధవారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు పర్యటించారు. అక్కడి ప్రజలు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సదరు సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల ని అధికారులకు సూచించారు .అనంతరం చెన్నారెడ్డి కాలనీ యందు వున్న స్థల సమస్యను టౌన్ ప్లానింగ్ అధికారితో కలిసి పరిష్కరించారు.గాంధీ సర్కిల్ వద్ద గల వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని ప్లాంటు నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం ఐక్య వేదిక అధ్యక్షుడిగా మదీనాషఫి

విశాలాంధ్ర-పులివెందుల: ముస్లిం ఐక్య వేదిక పులివెందుల పట్టణ అధ్యక్షుడిగా మదీనాషఫీ నియమించినట్లు ఐక్యవేదిక రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబరు తెలిపారు. తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు, నియోజకవర్గ కమిటీ సభ్యులకు షఫీ అభినందనలు తెలిపారు.

విద్యాసామాగ్రి వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మెయిన్ పాఠశాల విద్యార్థులకు కర్నూలులో ఆర్‌ఎస్ఐగా పనిచేస్తున్న సురేష్, స్వాతి దంపతుల కుమారుడైన వైభవ్ జ్ఞాపకార్థం జన్మదినోత్సవా న్ని పురస్కరించుకొని బుధవారం పలకలు, పెన్నులు, నోటుపుస్తకా లు, మిఠాయిలు పంపిణీ చేశారు. వీటిని ఆర్ఎస్ఐ బంధువులైన జగదీష్, సుబ్బమ్మల ద్వారా అందజేశారు. గత ఐదేళ్లుగా ఆర్ఎస్ఐ దంపతులు తనయుడు వైభవ్ జ్ఞాపకార్థం ఈ పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుబ్బిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని సురేష్, స్వాతి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

మహాసభల గోడపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఈ నెల 26, 27,28 తేదీలలో మూడు రోజుల పాటు రాజమండ్రిలో జరగను న్న భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నేతలు ఎస్.రాధాకృష్ణ, ఎ.సురేష్, ఎన్.రాజారత్నం, బి.చిరంజీవి తదితరులు పిలుపునిచ్చారు. బుధవారం మహాసభలకు సంబందించిన గోడపత్రాలను వారు ఇక్కడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తరువాత భవన నిర్మాణ రంగమే పెద్దదని గుర్తుచేశారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న కారణంగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాదక్, నాగరాజు, సుబ్బారెడ్డి, కొండారెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి ఎమ్మెల్యే ఆపన్నహస్తం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మీనాపురం గ్రామానికి చెందిన క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి ఆపరేషన్‌కు అయ్యే డబ్బులు మొత్తాన్ని తాను చెల్లించి ఆపరేషన్ చేయిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు మండలం మీనాపురం గ్రామానికి చెందిన మల్లికార్జున, గురుమూర్తిల కుమార్తె కీర్తన క్యాన్సర్‌తో బాధపడుతుండేదన్నారు. కీర్తన మీనాపురం యూపీ పాఠశాలలో 5వ తరగతి చదువుతుందని, కీర్తనకు దవడ ఎముకకు సంబంధించి క్యాన్సర్ రావడంతో తల్లిదండ్రులు ప్రాథమిక చికిత్స చేయించారన్నారు. క్యాన్సర్ ఆపరేషన్‌కు దాదాపు 8లక్షల నుండి 10లక్షల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. నెల్లూరు మెడికేర్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మానవత దృక్పధంతో ఆపరేష న్ చేయాలని కోరగా ఆపరేషన్ కేవలం రూ.6లక్షలతో ఇద్దరు డాక్టర్లు చేయాల్సి ఉందన్నారు. తల్లిదండ్రులు కేవలం రూ.50వేలు చెల్లిస్తారని తెలపగా మిగిలిన మొత్తం డబ్బును తానే చెల్లించి ఆపరేషన్ చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులున్న ప్రతి ఒక్కరు పేదల పట్ల పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, పాతకోట బంగారురెడ్డి, కమాల్‌బాష, మల్లికార్జున, గౌస్, ప్రముఖ బీసీ నాయకులు చల్ల రాజగోపాల్ పాల్గొన్నారు.

రెండవ రోజు భూ నిర్వాసితుల రిలే దీక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని ఆర్టీపీపీలో భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం రెండో రోజు కూడా కొనసాగాయి. దీక్షలలో మహిళలు మేరీ, నాగలక్షుమ్మ, గంగవరం రాధిక, పొన్నా పార్వతి, గురజాల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాలేపాడు మోహన్‌రెడ్డి, సున్నపురాళ్లపల్లె సర్పంచ్ మణినాథరెడ్డి, ఇండ్లసిద్దాయపల్లె గ్రామానికి చెందిన భూమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కలమల్ల తారకరామారెడ్డి, బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర నేత పొన్నా శివయ్య తదితరులు సందర్శించి ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. భూ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను జెన్‌కో యాజమాన్యం వెంటనే నెరవేర్చాలని వారు కోరారు. ఆర్టీపీపీలో కొనసాగుతున్న నిరసన ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కాగా మహిళలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరాహారదీక్షలలో కూర్చోవడం గమనార్హం.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - వల్లూరు : కడప తాడిపత్రి జాతీయ రహదారి తప్పెట్ల బ్రిడ్జి వద్ద ఆటో అదుపు తప్పడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం కడప నుంచి కమలాపురం వెళ్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు వెంటనే 108 సంప్రదించి క్షతగాత్రులను కడప రిమ్స్ కు చికిత్స నిమిత్తం తరలించారు.

కోటి మహాదీపోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్ద చెప్పలి, రామాపురం శివాలయాల్లో తెలుగునాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాశిభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో కోటి మహా దీపోత్సవం.. కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. శనివారం కార్తీక మాసం చివరి రోజు అమావాస్య సందర్భంగా పెద్ద చెప్పలి శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో సాయింత్రం కోటి మహా దీపోత్సవ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. రామాపురం పుణ్య క్షేత్రం లో ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో మహా కోటి దీపోత్సవ కార్యక్రమం మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యి దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మానవత్వం చాటిన యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : జాతీయ రహదారి కడప కమలాపురం రహదారి మార్గంలో వల్లూరు మండలం తప్పెట్ల రైల్వే వంతెన సమీపంలో అదుపుతప్పి ఆటో బోల్తా ,ఈ ఘటన చోటు చేసుకుంది. అటువైపు కడప నగరానికి వెళ్లున్న తెలుగుదేశం యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి ఈ విషయాన్ని గమనించి పుత్త లక్ష్మిరెడ్డి మానవత్వం చాటుకున్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా కడప రిమ్స్ కు తరలించారు.

నేడు వెలిదండ్లలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. అధికారులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

చేతివృత్తుల నైపుణ్య శిక్షణ - దివ్యాంగుల భవితకు రక్షణ

విశాలాంధ్ర-పులివెందుల: చైతివృత్తుల నైపుణ్యం దివ్యాంగుల భవితకు రక్షణ అని కడప జిల్లా వికలాంగుల సహకార సంస్థ అధికారి అమ్మణ్ణమ్మ అన్నారు. ఏపీ వికలాంగుల నెట్ వర్క్ మరియు డిపి. ఫౌండేషన్ స్వచ్ఛందసంస్థ సంయుక్త సహకా రంతో పులివెందుల ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ హాల్లో ఆరు నెలల క్రితం ప్రారంభమైన వికలాంగుల టైలరింగ్ , కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాల ముగింపు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. నేటి హైటెక్ యుగంలో వికలాంగులు నైపుణ్య శిక్షణ పొంది , ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందిం చుకొని, వారి కాళ్ళపై వారు నిలబడి, స్వతంత్రంగా జీవించే శక్తిని పెంపొందించు కోవాలన్నారు. ఎవరిపైన ఆధారపడకుండా జీవిస్తూ, తాము వికలాంగులం కాదు విభిన్న ప్రతిభావంతులమని సమాజానికి చాటి చెప్పేందుకు ఈ శిక్షణా కార్యక్రమా లు ఎంతగానో ఉపయోగపడతాయని, శిక్షణ పొందిన ప్రతి దివ్యాంగుడు ప్లేస్మెంట్ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కోరారు.సుమారు 50 మంది దివ్యాంగులకు ఆరు నెలల కాలానికి ఒక్కక్కరికి ఆరువేల రూపాయల చొప్పున స్టైఫండ్, శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వికలాంగుల గ్రామీణ అభివృద్ధి సంస్థ అధ్యక్షులు ఆర్. వెంకటసుబ్బయ్య, వికలాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగి రమణ, టైలరింగ్, కంప్యూటర్ శిక్షకులు ప్రసన్న లక్ష్మి , ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నవ్యాంధ్ర ప్రదేశ్‌లో ఎంఆర్‌పీఎస్ 8వ వ్యవస్థాపక దినోత్సవాన్ని కడప నగరంలోని మాసాపేటలో జిల్లా అధ్యక్షుడు గుడిమె జయరాజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుండ్లపల్లి గరుడాద్రి హాజరై ముందుగా కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం మాదిగ సామాజికవర్గాన్ని అణగారిన వర్గాల నుంచి ఉన్నతస్థితికి తీసుకురావడమే రాష్ట్ర అధ్యక్షులు పరిశపోగుల శ్రీనివాసరావు ఉద్దేశ్యమని వారు పేర్కొన్నారు. దళిత వర్గాల్లో మాదిగలు మరింత దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, మాదిగవర్గం కోసం నిరంతర పోరాటాలు చేసి భవిష్యత్ తరాలకు బంగారుబాటలు వేయడానికి కంకణబద్ధులై పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని 6 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను నియమించామని మాదిగల హక్కుల కోసం జిల్లాలలో పులులై ముందుండి ఉద్యమాన్ని నడిపించి న్యాయం చేస్తామని ఈ నెల 27వ తేదీ జిల్లాలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వై.రవి, ఏసన్న, బ్రహ్మ, సురేష్, నవ్యాంధ్ర దళిత నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాలు

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల నియామకము కొరకు ఇంతకు మునుపే ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని, కాగా మండలం లోని బసింగన పల్లెకు సంబంధించి బుధవారం ఉదయం గ్రామ వాలంటీర్లకు నియామక పత్రాలు ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్, యువ నాయకులు రఘురామిరెడ్డి చేతుల మీదుగా అందజేసినట్లు, ఏఓ, శకుంతల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, కొత్తగా నియామకం పొందిన వాలంటీర్లు వాళ్లకు సంబంధించిన 50 ఇండ్లకు సంబంధించి ప్రభుత్వ పథకాలు చేరవేసే విధంగా పనిచేయాలన్నారు. అంతేకాకుండా ఆయా 50 ఇండ్ల కు సంబంధించి ఏ ఏ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి అధికారులకు తెలియజేయాల్సిన బాధ్యత వారిపై ఉందని, వారికి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని ఆమె తెలిపారు.

నేడు బ్రౌన్ గ్రంథాలయంలో రా.రా. శతజయంతి సదస్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సాహిత్య అకాడమీ వైవీయూ పరిధిలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంయుక్త నిర్వహణలో రా.రా. (రాచమల్లు రామచంద్రారెడ్డి) శతజయంతి సదస్సును 24 వ తేదీ గురువారం ఉదయం 10.00 గంటలకు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించనున్నామని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డా. మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా వైవీయు విసి సూర్యకళావతి, సభాధ్యక్షులుగా సాహిత్య అకాదెమి పురస్కార గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, గౌరవ అతిథిగా సాహిత్య అకాదెమి పురస్కార గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి పాల్గొంటారని, సాహిత్య అకాడమి తెలుగు సలహా మండలి సభ్యులు డా. యాకూబ్ కీలకోపన్యాసం చేస్తారని, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డా. మూల మల్లికార్జున రెడ్డి సభా ప్రస్తావన చేస్తారని అన్నారు.

దస్తగిరి స్వామికి ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-జమ్మలమడుగు: వై యస్ ఆర్ కడపజిల్లా జమ్మల మడుగు మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లోని డొంకవీధిలో దస్తగిరి స్వామి జెండా పండగ సందర్భంగా స్వామివారిని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాయల్ కిరణ్, తులసి రెడ్డి, కొామెర్ల ఖాదరమోదిన్, జాకీర్, ఉస్మాన్, షాష, షెక్ష, గౌస్ మోదిన్, హనుమంతు నాయక్, లక్ష్మి నారాయణ, సురేంద్ర నాథ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శంకర్, భాష, గైబుసా, కృష్ణ, ఫిలిప్, హిందూ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపైన దృష్టి పెట్టండి: ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని 11 గ్రామ పంచాయతీలలో 14సచివాలయాలలో ఉన్న ప్రజా సమస్యలపైన అధికారులు దృష్టి పెట్టాలని ఎంపీపీ వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశానికి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ట్రైనింగ్ కలెక్టర్ శ్రీనివాస్‌రాజు, మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజా సమస్యలు పైనే దృష్టి పెట్టాలని, ప్రతి సచివాలయం పరిధిలో సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. జగనన్నా లే అవుట్ కాలనీలలో గృహాలు వేగవంతం చేయాలని, ఇచ్చిన టార్గెట్ పూర్తికాకపోవడం అధికారుల నిర్లక్ష్యధోరణి మానుకోవాలన్నారు. వివిధ శాఖలపైన ఆ శాఖ అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వెంగ మునిరెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ప్రాధాన్యతిస్తాం: సిఐ సురేష్ రెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇచ్చి క్రైమ్ రేటు తగ్గిస్తామని ఎటువంటి ఒత్తిడి లేకుండ ప్రజల కోసం పనిచేస్తామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రాత్రి లారీ డ్రైవర్ తాగిన మత్తులో జరిగిన రోడ్డు ప్రమాదం లాంటి సంఘట నలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధం గా మట్కా, పేకాట, జూదం లాంటి వాటిని కఠినంగా అణచివేస్తా మన్నారు. విలేకరులకు సమాచారం ముందుగానే తెలు స్తుందని కాబట్టి ఆ సమాచారాన్ని పోలీసులకు అందించి సమా జాన్ని రక్షించడంలో విలేకరులు కూడా పాలు పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి అసాంఘీక కార్యకలా పాలు జరగకుండా తమ సిబ్బందితో కలిసి తగిన చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ హరిప్రసాద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ఫలితం-ఆధారిత విద్యపై మిట్స్ అధ్యాపకులకు అవగాహన

విశాలాంధ్ర - కురబలకోట : మదనపల్లి సమీపంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు అంతర్గత నాణ్యత హామీ సెల్ (ఐక్యూఏసీ) వారు ఫలితం-ఆధారిత విద్య (ఓబీఈ) (అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్)పై బుధవారం అధ్యాపకులకు అవగహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతో మన కరికులంలో ఓబీఈ,పీ.ఈ.ఓలు, పీఓలు,సి.ఓలు,అటెయిన్‌మెంట్‌లు మరియు రూబ్రిక్స్‌లను ఎలా చేసుకోవాలో అధ్యాపకులకు వివరించారు.ఫలితాల ఆధారిత విద్య అనేది నిర్దిష్ట లక్ష్యాలపై ఆధారపడిన విద్యా సిద్ధాంతమని,ఇది విద్యార్థి-కేంద్రీకృత బోధనా వ్యూహమని అన్నారు.ఫలితం-ఆధారిత విద్య (ఓబీఈ) అనేది విద్యార్థి-కేంద్రీకృత బోధన మరియు అభ్యాస పద్ధతి,దీనిలో పేర్కొన్న లక్ష్యాలు మరియు ఫలితాలను సాధించడానికి కోర్సు డెలివరీ మరియు మూల్యాంకనం ప్రణాళిక చేయబడిందన్నారు.ఇది విద్యార్థుల పనితీరును తెలుసుకోవడం పై దృష్టి పెడుతుందంటే వివిధ స్థాయిలలో మంచి ఫలితాలను సులువుగా సాధించవచ్చన్నారు. మొదటి దశ కావలసిన ఫలితాలను గుర్తించడం,ఫలిత-ఆధారిత పాఠ్యాంశాలను రూపొందించడం,తగిన బోధన-అభ్యాస బోధనా సాధనాలను స్వీకరించడం,ఉపయోగించడం మరియు అభ్యాస ఫలితాల సాధనను కొలవడానికి తగిన అంచనాను రూపొందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు పిలుపు

విశాలాంధ్ర - బి.కొత్తకోట : రాష్ట్రంలోని జగన్ సర్కార్, కేంద్రంలోని మోదీ సర్కార్లు రెండూ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు పిలుపునిచ్చారు.బుధవారం సీపీఐ తంబళ్లపల్లి నియోజకవర్గపు కార్యవర్గ సమావేశం బి.కొత్తకోట పట్టణంలోని స్థానిక దిగువ బస్టాండ్ నందు గల పిండుకూరి ఫంక్షన్ హాల్ నందు సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి హాజరైన పి.ఎల్. నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సాంబశివలు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని,రాష్ట్రాన్ని అప్పులు పాలుచేశారన్నారు.రాష్ట్రంలో నియంత పరిపాలన జరుగుతున్నదని,ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే వారిపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని మండిపడ్డారు. జాతీయ విద్యా విధానాన్ని, జిఎస్టీని రాష్ట్రాలపై కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని,దేశం ఆర్థిక సంక్షోభంలో కోరుకుపోతున్నదని,దేశ సంపదను మోడీ ప్రభుత్వం బడాబడా కార్పొరేట్లకు అప్పనంగా దోచిపెడుతున్నదని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక,కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైనా జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పైన పోరాటాల రూపకల్పన చేయడం కోసం డిసెంబర్ 7వ తేదీన సిపిఐ అన్నమయ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం, రాయచోటి నందు జరుగుతున్నదని,ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్యలు హాజరవుతున్నారని,కార్యకర్తలు కార్మికులు అందరూ కూడా హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,మండల కార్యదర్శి ఎస్.సలీం బాషా,కార్యవర్గ సభ్యులు బి.వేణుగోపాల్ రెడ్డి ఎం.అష్రఫ్అలీ,ఎస్.తంబయ్య శెట్టి,ఎస్.జవహర్ బాబు,గంగులప్ప,హెచ్.షమీవుల్లా తదితరులు హాజరయ్యారు.

ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుబాటులోకిడ్నీ కామెర్లకు టెస్టు మిషన్లు డాక్టర్ విజయకుమార్

విశాలాంధ్ర- రామాపురం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ కామెర్లకు పరీక్ష సంబంధించిన మిషన్లు అందుబాటులోకి వచ్చాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విజయకుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఈ మిషన్లు గతంలో ఉండేవి కావని ప్రస్తుతం ఆరోగ్య కేంద్రానికి కొత్తగా వచ్చాయని ఆయన అన్నారు.ఎవరైనా పరీక్షలు చేయించుకోవాలనుకుంటే స్థానిక ప్రభుత్వాసుపత్రికి వచ్చి చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుత సీజన్లో పరిసరాలలో పరిశుభ్రంగా పెట్టుకోవాలని వేడినీటిని తాగాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మురికి గుంటలా మారిన రోడ్డును పట్టించుకోరా:సిపిఐ

విశాలాంధ్ర-గాలివీడు : మండల కేంద్రంలోని గాలివీడు గ్రామ పంచాయతీ బుట్టిగారి పల్లెకు వెళ్లే రోడ్డు మురికిగుంటలా మారిందని సిపిఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ యాదవ్ అన్నారు.బుధవారం ప్రజలతో కలిసి బురదమయంగా మారిన రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, వాహనదారులు ఈ రోడ్డున వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా బుట్టిగారిపల్లె గ్రామ ప్రజల గోడును మాత్రం ఎవరు పట్టించుకోకపోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో హామీలు గుప్పించిన ప్రజాప్రతినిధులు ముఖం చాటేశరని ఎద్దేవా చేశారు.వర్షం పడితే చాలు రోడ్డంతా బురదమయంగా మారి గోతుల్లో జారిపడి వాహనదారులు,పాదాచారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మరమత్తులు చేయించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, దీపక్, మహేష్,శివ,హరి,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపుకే సైన్స్‌ఫేర్

విశాలాంధ్ర- రామాపురం : విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక విద్య పరిజ్ఞానం కొరకు సామాజిక స్పృహ పెంపొందించడానికి సైన్స్‌ఫేర్ ఎంతో దోహద పడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షామీరా భాష అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండవాండ్లపల్లెలో బుధవారం 3 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు సైన్స్ ఫైర్ లో భాగంగా తమ తమ ప్రదర్శనలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనను సందర్శించి అందులో మండల స్థాయికి 5 వాటిని ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. అందులో మొదటిది పర్యావరణ వాతావరణ మార్పులు జి అశోక్ కుమార్ 10వ తరగతి.2వ కాలుష్యం రహదారులు వంశి 10వ తరగతి.3వ అడవులు వాటి ఆవశ్యకత సాయి భువనేశ్వరి 9వ తరగతి 4వ ఎకో ఫ్రెండ్లీ హౌస్ వెంకటేశ్వర్లు 8వ తరగతి 5వ వైద్య ఆరోగ్యం పరిసరాలు పరిశుభ్రత శివమణి ఇలియాస్ ఎనిమిదవ తరగతి ఈ ఎంపికలో తనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డిపి కే రెడ్డి. పివిఆర్ రాజు. రామానుజన్. బిఎస్సార్ పిచ్చిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

విశాలాంధ్ర-కెవిపల్లి : అయ్యప్ప స్వాములకు వైసీపీ నాయకుడు మహేష్ రెడ్డి అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు.కంభంవారిపల్లి మండలము కెవిపల్లి గ్రామపంచాయితి, రాములవారి పల్లెలోబుధవారం రాత్రి వైస్సార్సీపీ పార్టీకి చెందిన యువనాయకుడు,మహేష్ రేడ్డి స్వగృహంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులకు, యంపిపి ఈశ్వరమ్మ అధ్యర్యంలో మహేష్ రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు.శబరిమలై కలియుగ దేవుడుమాలధరించిన స్వాముల కుటుంబాలు సుఖసంతోషాలు అందించాలని కోరుకొన్నారు. ఈకార్యక్రమంలో యంపి,పిఈశ్వరమ్మ,అధికారపార్టీ యువనాకులు,మహిళలు పాల్గొన్నారు.

మండల ఇన్చార్జి సర్వేయర్‌గా ప్రభాకర్ బాధ్యతలు

విశాలాంధ్ర -రామాపురం : మండలం ఇన్చార్జి సర్వేయర్‌గా బుధవారం ప్రభా.కర్ బాధ్యతలు చేపట్టారు. రామపురం మండలంలో సర్వేయర్ గా పనిచేస్తున్న నాగలక్ష్మి మెడికల్ లీవ్‌పై సెలవు వెళ్లడంతో ఓబుల్ వారి పల్లి మండలం నుంచి డిప్యూటేషన్ పైన రామాపురం మండలానికి ఇన్చార్జి సర్వేయర్ గా బాధ్యతలు చేపట్టినట్టు ప్రభాకర్ తెలిపారు.

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించండి :కలెక్టర్

విశాలాంధ్ర-పీలేరు: సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. బుధవారం పీలేరు మండలంలోని రేగల్లు, బాలంవారి పల్లి గ్రామ సచివాలయాలను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, ఎస్ఎల్ఏ గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక, ప్రభుత్వ పథకాల నోటీస్ బోర్డ్ లో ఉంచిన జాబితాలను తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. అందులో భాగంగా సచివాలయం పరిధిలో ఎంతమందికి ఇల్లు మంజూరయ్యాయి, ఏఏ దశలో ఇళ్ల నిర్మాణాలు పనులు జరుగుతున్నాయిని వంటి వివరాలను సచివాలయం సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభం కానీ ఇళ్లు అన్ని పునాది స్థాయికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. బిఎల్ స్టేజిలో ఉన్న ఇళ్లని ఆర్‌సి స్టేజ్ కు తీసుకురావాలన్నారు. రేగల్లులో ఇళ్ల నిర్మాణం బాగా జరుగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీలకు అందించాల్సిన పౌష్టికాహారం, రక్తహీనత, మ్యుటేషన్ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని, గర్భిణీ మహిళలకు రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేయాలని ఏఎన్ఎంను ఆదేశించారు. మహిళా పోలీసు తమ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షిస్తూ బరువు తక్కువగా ఉండడం, ఎత్తు పెరగకపోవటం ఉండే పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రికార్డులన్నీ కూడా పక్కాగా ఉండడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ విధానాన్ని బాగా అమలు చేయాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పరిధిలో ప్రభుత్వ సేవల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితంగా సేవలందించాలన్నారు. ప్రభుత్వ సేవలు సులభతరంగా అందించే దిశగా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలను ఇంటి వద్దనే అందించేందుకు సచివాలయ వ్యవస్థ అనేది చాలా కీలకమన్నారు. సచివాలయ ఉద్యోగులు అంతా సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజల అందరికీ అవగాహన కల్పించాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట పీలేరు తహసీల్దార్ జి.రవి, ఇతర శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ కార్డుతో సైబర్ మోసాలు: ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ వివరాలను తెలియని వ్యక్తులతో పంచుకోవద్దు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆధార్ కార్డుతో సైబర్ మోసాలు ఎక్కువయ్యాయని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆధార్ కార్డు మోసాలు భారీగా పెరిగిపోతున్నాయన్నారు. సైబర్ మోసగాళ్లు బ్యాంకు ఖాతాలకు లింక్ చేయబడిన మీ ఆధార్ వివరాలను, వేలిముద్రలను రూపొందించి వాటిని ఉపయోగించి మీ ఖాతాల్లో ఉన్న నగదును కాజేస్తుంటారని తెలిపారు. ఇది మీ జోక్యం లేకుండానే జరుగుతుందన్నారు. కావున బయోమెట్రిక్‌లను లాక్ చేయడం ద్వారా మీరు మీ ఆధార్‌ను సురక్షితం చేసుకోవచ్చు. మీకు వ్యతిరేకంగా మీ బయోమెట్రిక్‌లను మరియు ఐరిస్ వేలిముద్రను ఎవరూ ఉపయోగించలేరన్నారు. ఆధార్ కార్డ్‌ను సైబర్ నేరస్తుల భారిన పడకుండా జిల్లా ఎస్పి సూచనలను తెలిపారు. మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్‌ని ఆధార్‌తో లింక్ చేయడం చాలా ముఖ్యం. ఈ సందర్భంలో ఆధార్ వెరిఫికేషన్ కోసం ఓటీపీ అవసరం అవుతుంది, అది ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వస్తుంది. ఓటీపీ లేకుండా ఆధార్ వెరిఫై చేయబడదు. ఈ విధంగా ఆధార్ దుర్వినియోగాన్ని నివారించవచ్చునన్నారు. ఎవరికైనా ఆధార్ కార్డ్ ఫోటో కాపీని ఇవ్వాల్సిన అవసరం ఉన్నట్లయితే మాస్క్ చేసిన ఆధార్ కాపీని ఉపయోగించండి. మాస్క్ చేసిన ఆధార్ పూర్తి ఆధార్ నంబర్‌ను కలిగి ఉండదు, కానీ చివరి నాలుగు అంకెలు మాత్రమే. కానీ పూర్తి ఆధార్ నంబర్‌ను చూపనందున ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరు. అనుమానంగా ఉన్న వెబ్‌సైట్‌లలో ఎట్టి పరిస్థితుల్లో మీరు మీ ఆధార్ కార్డ్‌లను అప్‌లోడ్ చేయొద్దు. మీ డేటా వినియోగానికి సంబంధించిన సంస్థలపై అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని జిల్లా ఎస్పి తెలిపారు.

నియోజకవర్గం అభివృద్ధిపై మంత్రితో ఎమ్మెల్యే చర్చ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గం అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తోపీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రా రెడ్డి కలిశారు.బుధవారంతిరుపతి నందు రాష్ట్రవిద్యుత్,అటవీ,పర్యావరణ,సైన్స్ అండ్ టెక్నాలజీ,భూగర్భ గనులశాఖల మంత్రిపెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ అభి వృద్ధి గురించి చర్చించడం జరిగింది.ఎమ్మెల్యే తో పాటు ఏపీ డీసీఎం డైరెక్టర్ హరీష్ రెడ్డి, వైసీపీయువనాయకుడు పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అమీర్

విశాలాంధ్ర-నందలూరు :: అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అయిన సయ్యద్ అమీర్ నియమితులైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రొసీడింగ్స్, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డ్ నూతనంగా నియమించబడిన అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శిగా తనని మరియు అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా షేక్ కరీముల్లాని నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మరియు కోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులి చేతుల మీద వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

విద్యార్థి మృతికి సంతాపం



విశాలాంధ్ర - రామసముద్రం : మండలంలోని ఊలపాడు పంచాయతీ,దిన్నెపల్లె వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసి చదువుతున్న ఆసిఫ్ (16) మృతి చెందడం బాధాకరమ ప్రిన్సిపాల్ మునుస్వామి నాయక్ పేర్కొన్నారు.బుధవారం విద్యార్థి మృతిపై ప్రిన్సిపాల్ తోటి విద్యార్థులు సంతాప వ్యక్తం చేశారు.స్థానిక దిగువపేటకు చెందిన నజీర్ కుమారుడు ఆసిఫ్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.సహ విద్యార్థి మృతి చెందడంతో విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.తమ సహచర విద్యార్థికి తుది వీడ్కోలు పలికారు

ఘనంగా సత్యసాయిబాబా 97 జయంతి వేడుకలు



విశాలాంధ్ర - బి.కొత్తకోట : పట్టణంలో వెలసిన సత్యసాయిబాబా మందిరంలో భగవాన్ సత్యసాయి 97 జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో స్కూలు, కళాశాల విద్యార్థులకు ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శేఖరాచారి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం బి.కొత్తకోట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శేఖరాచారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. విద్యార్థులకు బహుమతులను పట్టణంలో ప్రముఖ వైద్యులు వివిరెడ్డి, షాను,గౌరి శంకర్ రిటైర్డ్ లెక్చరర్,నవత నారాయణ అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణంలో నుంచి సత్య సాయి సేవా సమితి యూత్ కన్వీనర్ వెంకటేష్,సభ్యులు గోపినాథ్, నారాయణాచారి,బాలాజీ, నక్క మహేష్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దాతల సహకారం అభినందనీయమని సంబేపల్లి ప్రాథమిక వైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి, భగవద్గీత, తెలిపారు. బుధవారం లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ మెడికల్ స్టోర్ అధినేత బాగినేని వినోద్ కుమార్ ఆర్థిక సౌజన్యంతో ఆరోగ్య కేంద్రానికి500 సిరంజీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ అధ్యక్షుడు లయన్ షేక్ మహమ్మద్, ఉపాధ్యక్షులు లయన్ హరీష్ చంద్ర,లయన్ ఉప్పు వెంకట చలపతి, ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ రాణి సూపర్వైజర్ కృష్ణ వేణి,సదాశివ రెడ్డి, దేవేంద్ర, ఏఎన్ఎం కవిత,రాజేశ్వరి, ఫార్మసీస్ట్ అనసూయమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టే తొలగింపు పై హర్షం

విశాలాంధ్ర-రామాపురం : అంగన్వాడి గ్రేడ్ 2 సూపర్వైజర్ల నియామకంపై బుధవారం కోర్టు స్టే ఎత్తివేయడంపై వ్రాత పరీక్షల్లో మెరిట్ సాధించిన అభ్యర్థులుహర్షం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో రాతపరీక్షలలో అవ్వకతవకలో జరిగాయంటూ హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే విధించింది. తిరిగి రెండు నెలల అనంతరం స్టే తొలగించడంతో మెరిట్ అభ్యర్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఐసిడిఎస్ లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టు పరిధిలో పదిమంది అభ్యర్థులు మెరిట్ సాధించారు. అందులో రామాపురం మండలం నుండి ముగ్గురు మెరిట్ సాధించినారు. ఇప్పుడైనా నియమకాలు త్వరగా పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

కొత్త బోయిన పల్లెలో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలం లోని కొత్త బోయిన పల్లె యస్.జె.యస్.యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల బాలికలు బారులు తీరి ఆసక్తిగా సైన్సు పరికాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ పరికరాలు విజ్ఞాన దాయకంగా ప్రయోగాత్మకంగా ఉన్నాయని ప్రసంశలు పొందారు. ఇందులో ఐదు మందిని మండల స్థాయికి ఎంపిక చేసి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శేషగిరి, శ్రీలత, లలిత, రమణ నాయుడు షఫీ, ప్రసాద్, చెన్న కేశవులు, రామరాజు, రెడ్డి బాబు, వెంకట సుబ్బయ్య, శారదా, లక్షుమ్మ, గీతావాణి, తులసీ,దార్ల శ్రీనివాసులు ఆచారి, బాలాజీ, సుధామయి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన ఎస్ఏ.కరీముల్లా

విశాలాంధ్ర - మదనపల్లె : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ఏ.కరీముల్లా కలసి కృతజ్ఞతలు తెలిపి,పుష్ప గుచ్ఛం, శాలువతో సన్మానించారు. బుధవారం రైల్వే కోడూరులో పర్యటిస్తున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసి ఆయన చేతుల మీదుగా నియామకపత్రం అందుకొని,తనకు పదవి రావడానికి సంహరించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి,ఎమ్మెల్యే నవాజ్ బాషాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు,రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లి కార్జున రెడ్డిలు ఎస్.ఏ కరీముల్లాని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్ దండాల రవి చంద్రారెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

పీలేరు సర్పంచ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు సర్పంచ్ ఉమ్మడి జిల్లాల అభివృద్ధి మండలి సభ్యులు అభివృద్ధి సలహా మండలి సభ్యులు షేక్ హబీబ్ భాషా మక్కా మసీదును దర్శించుకోవడం కోసం వెళ్లడం జరిగింది .ఈ నేపథ్యంలో మక్కానందు పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా ప్రత్యేకంగా ముఖ్యమంత్రి, ఎంపి, ఎమ్మెల గురించి ప్రార్థించినట్ల తెలిపారు. ఈ తరుణంలో మక్కా యాత్ర దిగ్విజయంగా ముగించుకొని పీలేరుకు బుధవారం సాయంత్రం చేరుకోవడంతో తొలుత పంచాయితీ ఈవో రెడ్డి ప్రసాద్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ రవి కుమార్, వైయస్సార్సీపి నాయకులు కాలనీ చిన్న, షాకీర్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు ముస్లిం మత పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని సర్పంచి హబీబ్ బాషా కు ఘన స్వాగతం పలికారు.

దళిత సమర భేరిని జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-పీలేరు: నేడు తిరుపతిలో జరగనున్న దళిత సమర భేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ పీలేరు మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కప్పరం చంద్రా పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మరియు పీలేరు నియోజకవర్గ తెలుగుదేశం అనుబంధసంఘం దళిత విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో గురువారం తిరుపతిలో జగన్ రెడ్డి ప్రభుత్వం దళితులపై చేస్తున్న దమన కాండకు వ్యతిరేకంగా ర్యాలీ మధ్యాహ్నం 2గంటలకు తిరుపతి లోని టౌన్ క్లబ్ దగ్గర ఎన్టీఆర్ సర్కిల్ నుంచి బస్టాండ్ దగ్గర వున్న అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ జరుగును.టీడీపీ అనుబంధ సంఘాలు పాల్గొని ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరారు.

28 న జరిగే ఆందోళనను జయప్రదం చేయండి

దళిత హక్కుల పోరాట సమితి

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో దళిత హక్కుల పోరాట సమితి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని దళితులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో దళితుల అభివృద్ధి కొరకు ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదని అన్నారు. గత ప్రభుత్వం వరకు అమలవుతుండిన 28 సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసిందని అన్నారు. రద్దు చేసిన సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ సోమవారం నాడు రాయచోటిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుర్రంకొండ మండలంలోని దళితులు ఈ ఆందోళన కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు పండరయ్య, సుధాకర్ లతోపాటు దళితులు రెడ్డి ,రాము ,భాగ్యమ్మ, రజని ,ఈశ్వరమ్మ ,నాగరాజు, రామకృష్ణ, సురేంద్ర ,రమణ మంజుల, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికె లను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్

విశాలాంధ్ర -పెద్దమండ్యం: మండలంలోని ఆర్‌బికెలను తనిఖీ చెయ్యడం జరిగింది. డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరరావు తనిఖీ చేసి పశువులకు కొత్తగా వస్తున్న లంపి చర్మ వ్యాధుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఇతర వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు .మండలంలో అన్ని రైతు బరోసా కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. పశువులకు ఏ మాత్రం ఇబ్బంది వచ్చినా వైద్యులకు సమాచారం ఇవ్వడం మంచిదని మండల పశు వైద్య అధికారి విక్రమ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో ఆర్‌బికెల వైద్యులు పాల్గొన్నారు.

విశేష దినాలలో అన్నదానం చేయండి

విశాలాంధ్ర-చిట్వేలి : పుట్టినరోజులు, పెళ్లిరోజులు, జయంతులు, వర్ధంతులు వంటి విశేష ధినాలలో పేదలకు, అనాథాలకు అన్నదానం చేయడం, ధ్వారా పుణ్యం వస్తుందని మానవత స్వచ్ఛంధసేవాసంస్థ చిట్వేలిశాఖ చెర్మెన్ చౌడవరం. సురేంద్రరెడ్డి, అధ్యక్షులు కంభగిరి. మునిరావు, కార్యదర్శికి. సాయిరాం, కోశాధికారి సమ్మెట. వీరాంజనేయరాజులు పిలుపు నిచ్చారు. రైల్యేకోడూరు నివాసి బరినేల. రామయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం మానవత స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో భార్య శివరాణి, కుమారులు నరేశ్, హరీష్ లుస్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద యాచకులకు, పేదలకు, పారిశుధ్య కార్మికులకు ఆహార పోట్లాలు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు (అన్నయ్య), విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి, రైల్యేకోడూరు నియోజకవర్గ శివశక్తి చైర్మన్, స్వామి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర- రామాపురం : ఖరీఫ్ రబీలో రైతులు సాగుచేసిన పంటలను వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉండి రైతులకు సహాయ సహకారాలు అందించాలని సచివాలయ వ్యవసాయ సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి నాగమణి అన్నారు. మండలంలోని గువ్వల చెరువు. గోపగుడిపల్లి. సూర్యనారాయణపురం. రైతు భరోసా కేంద్రాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఉండు కే.ఎస్.ఓ మిషన్ ను పనిచేస్తున్న పనితీరును సిబ్బందికి తెలియజేశారు. రైతులకు అందుబాటులో ఉండి రైతులు పంట సాగు చేసిన పొలాలను పరిశీలించి రైతులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద రెడ్డి. అశోక్. శ్రీకాంత్. పాల్గొన్నారు.

ఓటీఎస్ పథకం నిరుపేదలకు వరం

విశాలాంధ్ర-గాలివీడు : జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఓటీఎస్) నిరుపేదలకు ఓ వరం అని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గాలివీడు గ్రామ సచివాలయాలు1,2,3 పరిధిలో ఓటీఎస్ పథకం క్రింద దాదాపు 130 మంది లబ్ధిదారులకు పట్టాలను మంజూరు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలు, కులాలు,మతాలతో సంబంధం లేకుండా గతంలో నిర్మించుకున్న గృహాలకు కూడా జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ద్వారా చట్టబద్ధత కల్పిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.పేదల గృహాలకు చట్టబద్ధత పొందడం ద్వారా వారి అవసరాల నిమిత్తం బ్యాంకుల ద్వారా రుణాలను పొందే వెసులుబాటు కూడా వుంటుందన్నారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.